
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 12 పేజీలు



# ఎమ్మెల్సీ పోరు.. షురూ..

- కాంగ్రెస్ నుండి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
- బిజెపి అభ్యర్థిగా అంజిరెడ్డి
- బిఆర్ఎస్ టికెట్ రేసులో ప్రసన్న హరికృష్ణ,రవీందర్ సింగ్
- స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు
- విడుదలైన నోటిఫికేషన్

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఎమ్మెల్సీ పోరు షురూ అయింది.. కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది.దీనితో ఎమ్మెల్సీ ఎన్నికల పోరుకు తెర తీసింది. విజయమే లక్ష్యంగా పలువురు అభ్యర్థులు గత కొన్ని నెలలుగా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం చేస్తున్నారు. దానితోపాటుగా ప్రచారం చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ముమ్మర ప్రచారం కొనసాగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముఖ్యఘట్టమైన నోటిఫికేషన్ విడుదలడంతో అభ్యర్థులందరూ నామినేషన్లకు సిద్ధమవుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, బిజెపి నుండి మెదక్ జిల్లాకు చెందిన అంజిరెడ్డి పోటీలో ఉన్నారు, వీరితోపాటుగా బిఆర్ఎస్ పార్టీ టికెట్ కై మాజీ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ,మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ టికెట్ ను ఆశిస్తున్నారు. నేడో రేపో వీరిద్దరిలో ఒకరికి టికెట్ వచ్చేలా ఉందని తెలుస్తుంది. పార్టీ టికెట్ పై పోటీ చేయడంతో పార్టీ క్యాడర్, నాయకులు.. విజయం సాధించడంలో సహకరిస్తారని భావిస్తున్నారు. వీరితోపాటుగా స్వతంత్ర అభ్యర్థులుగా యాదగిరి శేఖర్ రావు, లక్ష్ స్కూల్స్ అధినేత ముస్తాక్ అలీ తదితరులు పోటీలో ఉన్నారు. గతంలో భిన్నంగా ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడంతో ప్రజల్లో గెలిచేది ఎవరనే ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా.. ఎవరి ధీమాతో వారు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మార్చి మూడవ తేదీన వెలువడే ఎన్నికైన ఫలితాలతో విజేత ఎవరనేది తెలుస్తుంది.







# కాంగ్రెస్ మోసపూరిత సర్కార్..

- అన్ని సర్వేలే....డబ్బులు మాత్రం రావు
- కాంగ్రెస్ కొట్టినట్టు... బిజెపి ఏడ్చినట్టు
- జిల్లా నిధులు కొడంగల్‌కు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య-పెద్దపల్లి రూరల్**

2లో




## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల
# స్వీకరణ ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం (మిగతా 2లో)

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు..
- టీచర్స్ స్థానానికి ముగ్గురు..
- మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు..
- నామినేషన్లు స్వీకరించిన -జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 4 ఫిబ్రవరి 2025




# బిజెపి పాలిత రాష్ట్రాలకే బడ్జెట్లో అధిక నిధులు

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - సిరిసిల్లలో జరిగిన మహా నిరసనలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**- రాష్ట్రానికి నిధులు తేవడంలో బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు విఫలం**

**- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్లో అధిక కేటాయింపు - నిర్మల సీతారామన్ మహిళా లోకాన్ని విస్మరించారు**

**- రానున్న రోజుల్లో బిజెపి పతనం తప్పదు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలకి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనా పైసా ఇవ్వకుండా రాష్ట్రాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. బీహార్, ఢిల్లీలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రాలకే బడ్జెట్లో పెద్ద పీట వేసిందని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం మొండి చేయి చూపించిందని ఆరోపించారు. ప్రతిసారి తెలంగాణకు నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్న




ఆయన, రాష్ట్రంలోని 8 మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర కేంద్రప్రభుత్వం చేసిన దానికి సిగ్గుపడాలన్నారు. బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రుల చేతకానితనం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు తీసుకెళ్తుందన్న ఆది శ్రీనివాస్, రాష్ట్రం నుంచి లక్షల కోట్ల రూపాయలను పన్నుల రూపంలో తరలించకపోతే నిధులు మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బేషాజాలకు పోకుండా ప్రధాని నరేంద్ర మోడీని తెలంగాణ రాష్ట్రనికి పెద్దన్న పాత్ర పోషిం చాలని కోరినప్పటికీ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. తెలంగాణలోని బయ్యారం ఉక్కు కర్మగారాన్ని పట్టించుకోకుండా పక్క రాష్ట్రంలో విశాఖ స్టీల్ గురించి మాట్లాడతారని, పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇవ్వమంటే వాళ్లు పోలవరం గురించి చర్చిస్తారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. హైదరాబాద్ విశ్వ నగరంగా ముందుకు పోతున్నా, కనీసం ఒక్క రూపాయి కూడా హైదరాబాద్ అభివృద్ధి కేటాయించలేదని, పేదలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మహిళా మంత్రిగా నిర్మల సీతారామన్ మహిళ లోకానికి ఉపయోగపడే ఒక్క పథకానికి కూడా నిధులు కేటాయించలేదని ఆయన, బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో పతనం తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారికి తమ ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 67, సిరిసిల్ల మున్సిపల్ 18, జిల్లా పంచాయతీ అధికారి2, జిల్లా వైద్యాధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి 4, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ 3, ఎస్సీ కార్పొరేషన్ 1, ఎస్సీ సంక్షేమ అధికారి 4, ఎస్ డి సి 5, డిఆర్డిఓ, వ్యవసాయ శాఖకు 2 చొప్పున, పౌరసరఫరా శాఖకు 3, విద్యాశాఖ, మత్స్యశాఖ, నీటిపారుదల శాఖ, ఎస్పీ ఆఫీస్, ఉపాధి కల్పన శాఖ, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట తంగల్లపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా మండల కార్యవర్గం ఎన్నిక

**- ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి జలందర్ యాదవ్**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి యువ మోర్చా మండల కార్యవర్గాన్ని సోమవారం నియమించినట్లు బిజెవైఎం మండల అధ్యక్షుడు చల్ల జితేందర్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా పొన్నం మహేష్, ప్రధాన కార్యదర్శులుగా ఎక్కలదేవి జలందర్ యాదవ్, గుండ శ్రీకాంత్, కార్యదర్శులు గా అక్షయరెడ్డి, ఐటి లంబ వేణు యాదవ్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల ప్రజల సమస్యలపై విద్యారంగ సమస్యలపై, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా, అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా విజయాలకు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇట్టి నియామకానికి సహకరించిన మండల అధ్యక్షులు బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ లిస్ట్ ప్రచురణపై సమావేశం

**- ఎంపీడీవో**

**సూర్య బోయినపల్లి**

మంగళవారం రోజున ఉదయం 11.00 గంటలకు బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటర్ లిస్టు ప్రచురణాలపైన సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో బీమా జయశిల ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హోమము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు. చిన్నారులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య, వీణవంక**



శ్రీ సరస్వతి శిశు మందిర్ వీణవంక పాఠశాలలో వసంత పంచమి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హోమము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు. చిన్నారులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో కిడ్స్ ప్లే జోన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో కిడ్స్ ప్లే జోన్‌ను చంద్రంపేట ఎక్స్ రోడ్ ఎస్బిఐ లైఫ్ బిల్డింగ్ ఫ్లోర్లో కిడ్స్ ప్లే జోను ఎడ్ల వసుధర్ నెలకొల్పారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, బీసీ స్టడ్డి సర్కిల్ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఆటవిడుపు కేంద్రంగా ఈ జోన్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## నేడు పలు విద్యుత్ సబ్స్టేషన్లలో అంతరాయం

**సూర్య బోయినపల్లి**

33 కే వి వట్టేముల ఫీడెర్ మరమ్మత్తులు ఉన్నందున బోయినపల్లి మండలం మల్కాపూర్, కోరేం, స్థంభంపల్లి సబ్ స్టేషన్లో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు మల్కపూర్, తడగొండ, అనంతపల్లీ, నల్లగోండ, తిప్పయిపల్లి, కోరెం, బూరుగుపల్లి, దుంద్రపల్లీ, స్థంభంపల్లీ, గుండన్నపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నాం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయడం జరుగుతుంది. వినియోగ దారులు సహకరించగలరని ఏ ఈ ప్రశాంత్ కోరారు.

## ముల్కలపల్లి సిసి రోడ్డుకు రూ.7.55 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ సింగరేణి ప్రభావిత గ్రామమైన ముల్కలపల్లి లో సిమెంట్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు రూ.7.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. జిఎం ఆదేశాలతో సివిల్ డిజిఎం ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు టెండర్లు పిలిచారు.

## నిరుపేద కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ చేయూత

**- రూ. 9వేలు అందజేత**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దండ్ల నర్సింలు అనారోగ్యంతో గత నెల 27న మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి మన ఊరు-మన నర్మాల వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేసి ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. గ్రూప్ సభ్యులు దాతల సహకారంతో అందించిన రూ.9వేలు తక్షణ సాయంగా మృతుడి కుమారుడు మహేష్‌కి అందజేశారు. మన నర్మాల వాట్సాప్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలుస్తుంది.

## లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్ ఆవిష్కరణ

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షుడు గద్దరాశి భగవంతం ఆధ్వర్యంలో హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం మాట్లాడుతూ. ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుకలు భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ ఉప కులాలు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, దేవయ్య, రాజం, అశోక్, దేవరాజు, రాములు, శంకర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 4 ఫిబ్రవరి 2025


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరండి

## - అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి

**సూర్య, జగిత్యాల**



రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరడానికి అధ్యాపకులు ప్రచార కార్యక్రమం నిర్వహించాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి సోమవారం జగిత్యాల మహిళా, ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించి అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్నత విద్యావంతులు అర్హులైన అధ్యాపకుల బోధనలో అన్ని మౌలిక సదుపాయాలతో విలసిల్లుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థినీ విద్యార్థులు చేరడానికి అందరూ అధ్యాపకులు ప్రచార కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందుకు కార్యాచరణ రూపొందించుకొని మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, మోడల్ స్కూలు జూనియర్ కళాశాలలో, కస్తూర్బా జూనియర్ కళాశాలలను సందర్శించాలన్నారు. గతంలో సంఘం ప్రచార కార్యక్రమం వలన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 25 వేల నుండి 62 వేల వరకు పెరిగిందని, మరింత కృషి చేసి ప్రభుత్వ కళాశాలలకు మహర్దశ చేకూరుతుందన్నారు. తమ వంతు బాధ్యతగా అందరూ అధ్యాపకులు ఇందుకు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సంఘ అధ్యక్షులు డా. ఏ. శ్రీనివాస్, లేడీ సెక్రటరీ సంగీత రాణి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. కె రామకృష్ణ, డా. టి. శ్రీనివాస్, జి. చంద్రయ్య, డా. వి. వరప్రసాద్, సాసాల మల్లికార్జున్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్

**- 12 వేల ఇండ్లకు నీటి సరఫరా బంద్**
**- ఇబ్బందుల్లో ప్రజలు - మరో రెండు రోజులు ఇదే పరిస్థితి**

**సూర్య, మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వాటర్ గ్రిడ్ నుంచి మెట్‌పల్లికి తాగునీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో సుమారు 12 వేల ఇండ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది. అర్బన్ కాలనీ నుండి పట్టణం వరకు ఉన్న భగీరథ పైపు లైన్ తరచుగా పగిలి నీరు లీకవడం జరుగుతుంది. దీన్ని గుర్తించిన అధికారులు గత నెల 30వ తేదీ గురువారం ఉదయం నుంచి నీటి సరఫరా బంద్ చేసి రిపేర్లు మొదలు పెట్టారు. రిపేర్లకు ఐదు రోజులు పడుతుందని తెల్పారు. దీంతో పట్టణ ప్రజలకు నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వాటర్ ప్లాంట్ల నుంచి నీళ్ల క్యాన్లు కొనుక్కోవాల్సి వస్తుంది. మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న అన్ని చోట్లకు ట్యాంకర్ లు రావడం లేదని దీంతో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు అంటున్నారు మున్సిపల్ ఏఈ తిరుపతిని వివరణ కోరగా పైపు పగిలిపోయిన మాట వాస్తవమేనని ఎప్పుడు రిపేర్లు పూర్తవుతాయో తనకు తెలియదని మిషన్ భగీరథ అధికారులను అడగాలని తెలిపారు. మిషన్ భగీరథ ఏఈ జ్ఞానేశ్వర్‌ను వివరణ అడగగా వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అక్కడక్కడ ఉన్న లీకేజీ పైపులను తొలగించి నూతన పైపులు నిర్మిస్తున్నామని త్వరలోనే రిపేర్లు పూర్తి చేయించి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి విరాళాలు

**సూర్య, పెగడపల్లి**



మండల కేంద్రము లోని గల శ్రీ స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి,శివ భక్త మార్కండేయ దేవాలయాల అభివృద్ధి కొరకై భక్తులు విరాళాలు అందజేశారు. శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన కాటం రమ సురేందర్ రెడ్డి దంపతుల కుమారులు అభిలాష్ రెడ్డి, అజయ్ రెడ్డిలు 50వేల16, ,శివ భక్త మార్కండేయ దేవాలయ అభివృద్ధికి ఇదే గ్రామానికి చెందిన కట్ల రమేష్ భాగ్య లక్ష్మి దంపతులు 21వేల రూపాయల విరాళం దేవాలయ చైర్మన్ లకు అందజేశారు.ఈ సంధర్భంగా ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన కాటం రమ సురేందర్ రెడ్డి,రమేష్ భాగ్యలక్ష్మి దంపతులను ఆలయాల కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్,కమిటీ సభ్యులు మాసూరి పార్థసారధి, కట్ల శ్రీనివాస్, గర్వందుల శేఖర్, ఒరుగల రాజేశం,చాట్ల ప్రశాంత్, వేముల నందయ్య, జడల వెంకటరాజు,ఎల్లయ్య, భక్త మార్కండే ఆలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బోగ గంగాధర్,యువజన సభ్యులు కటకం మహేష్, బొగ శేఖర్,వెంగల్దస్ తిరుపతి,ఆలయ కమిటీ సభ్యులు, ఆలయాల్లోని అర్చకులు గుండి శ్రీనివాస్ శర్మ, వినయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాయపల్లిలో అక్షరాభ్యాసం

**సూర్య, కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో సోమవారం అంగన్ వాడి కేంద్రములో వసంత పంచమి సందర్భంగా అక్షరాభిషేకం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్ జంకె సునీత మాట్లాడుతు ప్రతి ఒక్కరు విద్యను నేర్చుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ జంకె సునీత, ఆయా బొక్కెన అరుణ, విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య-కోరుట్ల**



ఎస్సీవర్గీకరణ కొరకై చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా దప్పు కళా ప్రదర్శనలో మాదిగలందరూ భాగస్వాములై కోరుట్ల పట్టణంలో లక్ష డప్పుల వేలగొంతులా పోస్టర్, కరపత్ర ఆవిష్కరణ చేయ డం జరిగింది.పద్మశ్రీ పురస్కారం అందుకున్న మందకృష్ణ మాదిగకి పాలా భిషేకం పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాకారుల జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మెర్గాడ్ రాజశేఖర్,కోరుట్ల డివిజన్ అధ్యక్షులు శనిగారపు వినోద్, కోరుట్ల మండల అధ్యక్షులు కుంటాల శీను, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, కోరుట్ల మాదిగ మండల అధ్యక్షులు ఎర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దతు కోరిన ఎమ్మార్పిఎస్ నాయకులు

**సూర్య, జగిత్యాల అర్బన్**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యం లో ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమం, లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శన, ర్యాలీ కార్యక్రమం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్‌ను ఎమ్మార్పిఎస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కార్యక్రమం విజయవంతానికి మద్దతు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు దుమాల గంగారాం, బోనగిరి కిషన్, నక్క రమేష్, దుమాల రాజ్ కుమార్, బోనగిరి నారాయణ, దుమాల తిరుపతి, సంగెపు ముత్యం, కొల్లూరి సురేందర్, బాపూరపు గంగారాం, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**సూర్య, జగిత్యాల**



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సోమవారం జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అంటూ 62 లక్షల కోట్ల అప్పును 181 లక్షల కోట్లకు పెంచారని విమర్శించారు. రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్రానికి ప్రోత్సాహకంగా ఎటువంటి నిధులు కేటాయించలేదన్నారు.

## నీటి సరఫరాకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేయాలి

**సూర్య-కోరుట్ల**



నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను వెంటనే చేయాలని బిజెపి మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ సోమవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం అందించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ పట్టణంలో మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీళ్లు రాకపోవడం వల్ల ప్రజలందరికీ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అని. ప్రతిరోజు దిన చర్యలో భాగమైన నీళ్లు అందకపోవడంతో ఇంటి అవసరాలు తీర్చుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. గత ఐదు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మత్తుల కారణంగా మున్సిపల్ నుండి రెండే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారనీ, కానీ ఈ రెండు ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు అవసరమయ్యే నీటి ఎద్దడిని తీర్చడం ఇబ్బందికరం అన్నారు. పట్టణంలోని జనాభాని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి కోరుట్ల పూలు వాగులోని పంపు హౌస్ ద్వారా మిషన్ భగీరథ పైపు లైన్లకి లింకు కలిపి నీటి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ను కోరారు.

## ఓటర్ లిస్టులో ఏవైనా అభ్యంతరాలు తెలియజేయాలి

**సూర్య, పెగడపల్లి**




రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డుల వారీగా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 4న మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్న అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో అభ్యంతరాలు తెలియజేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీలో ఓటరు జాబితా విడుదల చేసి అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించారు.ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు నాయకులు సకాలంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. ఎంపీడీవో వెంట ఎంపీఓ మహేందర్, ఈ పంచాయతీ సిబ్బంది ప్రవీణ్ రావు, సాయి, నేరెళ్ల తిరుపతి, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం సహకరించండి

**- ఎమ్మెల్యేను కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి**

**సూర్య, జగిత్యాల**



నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తన వంతు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మణ్,బాల ముకుందం, దుమాల రాజ్ కుమార్,బోనగిరి నారాయణ,ప్రభాత్ సింగ్ ఠాగూర్, మతీన్, పోతునుక మహేష్, రామకృష్ణ రెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్, రంగు మహేష్, యంఏ ఆరిఫ్,వంశీ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి, చిట్ల మనోహర్,జంగిలి శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లి పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చైతన్య స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ వారు 50 లీటర్ల కెపాసిటీ గల ప్లాంటును సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను అమర్చగా, దానిని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ ప్రారంభించారు. ప్రతిరోజు పాఠశాల పిల్లల తాగునీటి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్ రెండు క్యాన్ల మినరల్ వాటర్ ను అర కిలోమీటర్ దూరంలోని మినరల్ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి తీసుకొస్తున్నారు. పాఠశాలలో పిల్లలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య దాతల ద్వారా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను తీసుకురావాలని నిర్ణయించారు. కొంతకాలంగా దాతల కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలో ఊషన్నపల్లి గ్రామానికి




చెందిన మంద శ్రీనాథ్ హైదరాబాదులోని సిబిఐటి కాలేజీలో సాంకేతిక విద్యనభ్యసిస్తున్నాడు. కాలేజీకి అనుబంధంగా ఉన్న చైతన్య స్పందన అనే స్వచ్ఛంద సంస్థలో అతడు సభ్యుడుగా పనిచేస్తున్నాడు. పాఠశాలలో పిల్లల త్రాగునీటి కొరత గురించి చెప్పగానే మంద శ్రీనాథ్ స్పందించారు. తమ సంస్థ ద్వారా ఊషన్నపల్లి పాఠశాలకు 50 లీటర్ల సామర్థ్యం గల మినరల్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఇప్పించుటకు సమ్మతించారు. సోమవారం ఆయన తన బృంద సభ్యులతో కలిసి పాఠశాలకు వచ్చి మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్‌లకు అందజేశారు.

అనంతరం ఈ మిషన్ ప్లాంట్ ను పాఠశాలలో అమర్చగా, శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ దీనిని ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గ్రామంలోని ప్రజలందరివి అని, వాటిని అభివృద్ధి చేయడానికి, పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, సిబిఐటి చైతన్య



స్పందన సంస్థ తరపున మంద శ్రీనాథ్, అనిల్, బృందం సభ్యు లు, ముసుకు మధుకర్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని, రంగంపల్లి లోని మైనారిటీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, నూతనంగా నిర్మించే ఆసుపత్రి భవనాన్ని, కూల్చివేతకు సిద్ధంగా ఉన్న మూడు వార్డులను, దయాలసిస్ జరుగుతున్న మిషనరీలను, స్కానింగ్ ఓపి రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్తల్ ఓపి సర్జరీలు బాగానే జరుగుతున్నాయని ఇవి కాకుండా ఇంకా సర్జరీలు పెరగాలని, కొత్తగా నిర్మించే ఆసుపత్రి బిల్డింగ్ పూర్తి అయ్యే లోపు ప్రస్తుతం ఉన్న వార్డులను తీసివేసే క్రమంలో వాటిని ఎక్కడికి మార్చాలో వాటిపై వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సాయింత్రం సమావేశం ఏర్పాటు చేయాలని, వాటిలో బిల్డింగ్‌కు సంబంధించిన వివరాలు, కూల్చి వేతకు సిద్ధంగా ఉన్న వార్డుల సంబంధిత సమాచారం తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రిలోని ఓపి ఛాంబర్ ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు ఆర్తో, ఆప్తల్, తదితర వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన వేముల సతీష్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 409లో 11 ఎకరాల 7 గుంటల పట్టా భూమి ఉందని, దీనికి ప్రస్తుతం రైతు బంధు రావడం లేదని, రైతు భరోసా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మండల తహసీల్దార్‌కు రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో ఉన్న నక్కలా ఒర్రె అనే చిన్న నదికి ఇరువైపులా కట్టడాలు జరుగుతున్నాయని, అన్నది ఆక్రమణకు గురవుతుందని, ఐకెపి కోసం సర్వే నెంబర్ 66లో భూమి చదును చేస్తే ఒక సింగరేణి ఉద్యోగి తన పేరు మీదకు ఎక్కించుకు న్నారని, ప్రభుత్వ భూములు కబ్జాకి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తహసిల్దార్, ఏడి ల్యాండ్ సర్వేలకు రాస్తూ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం వకీల్ పల్లె గ్రామానికి చెందిన స్వప్న తన భర్త దివ్యాంగుడైనం దున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హౌసింగ్ విభాగానికి రాస్తూ అర్హత మేరకు మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రకాళి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో వసంత పంచమి పురస్కరించు కొని ఫేస్-2 లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాల యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కలశ పూజ, గణపతి పూజ, నవగ్రహ, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హెూమం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించడం జరిగింది. రక్షణతో కూడిన ఉత్పత్తివృద్ధి, ఉద్యోగుల సంరక్షణ, వారి కుటుంబసభ్యుల బాగోగులకై ప్రతి ఏడు ఆనవాయితీగా వసంత పంచమి రోజున నిర్వహించే ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఆలయ అర్చకులు డా. సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసర్ల శ్రీనివాసాచారి వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ దంపతులు, ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి జంగేటి రాజశేఖర్-సంధ్య దంపతులు, గని మేనేజర్ ఉదయ హరిజన్, రక్షణ అధికారి పేరాల శ్రీనివాసరావు-శ్రీదేవి దంపతులు, పర్యావరణ అధికారి కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణలతో పాటు, ఐఎన్టియుసి యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరు పతిరావు, గునిగంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

## పల్లవి మోడల్ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వసంత పంచమిని పురస్కరించుకుని మండలంలోని నిట్టూరు పల్లవి మోడల్ స్కూల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురు బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు సత్యనారాయణ వేద మంత్రోచ్ఛారణల చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సర్వవిద్యలకూ సరస్వతి అమ్మవారు దగ్గర పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లల జీవితాల్లో సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటాయనే నమ్మకంతో సామూహిక అక్షరాభ్యాస మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ మల్లయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య, టీచర్లు శ్రీదేవి, స్రవంతి, సంతోష్, కుమార్, స్వప్న, రజిత, శారద, శిరీష, ఉమాదేవి, హారిక, ఆకాంక్షలు, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

## పాఠశాలలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రగతి పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అక్షరాభ్యాసంలో చిన్నారులకు వేద పండితుల చే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు సరస్వతీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కలవచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేటలోని సాయి ప్రగతి విద్యానికేతన్‌లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత మహిళా ఖోఖో కోచ్ నరేష్ నాయక్‌కు ఘన సన్మానం

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో సోమవారం ఖోఖోలో భారత మహిళా జట్టు ప్రపంచ కప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన కోచ్ ఇస్లావత్ నరేష్ నాయక్ ను అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి స్వీట్స్ పంచారు. నరేష్ నాయక్ స్వగ్రామం మండ లంలోని లంబడి తండా(బి)కి వచ్చిన సందర్భంగా అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, రీజనల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, బొమ్మగాని సతీష్ గౌడ్, తిరుపతి నాయక్ తదితరుల ఆధ్వర్యంలో సన్మా నించారు. నరేష్ నాయక్ ప్రపంచస్థాయిలో కోచ్‌గా రాణిస్తుండటం గర్వకారణం అన్నారు.

## జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్పూర్ (గుండారం) ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు సోమవారం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ తెలిపారు. అయితే పరీక్షల నిర్వహణ కోసం అన్ని ప్రయోగశాలలతో పాటు గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ అన్ని పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ పరీక్షలు కొరకు ముందస్తు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - బిసి కుల గణన తప్పుల తడక - ఎన్నికల కోసమే తప్పుడు నివేదికలు - తెలంగాణ బిసి సంక్షేమ సంఘం




**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బిసిలను తప్పుడు లెక్కలు చూపి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వివరాలు వెల్లడించగా అది సమగ్ర కుల గణన తప్పుల తడకగా వుందని ఉన్నారు. 1931 లెక్కల ప్రకారం దేశంలో 52 శాతం బిసిలు ఉన్నారని, అలాంటిది నేడు బిసిలు 70 శాతం వుంటారని చెప్పారు. ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ చేసిన సమగ్ర కుల సర్వేలో 58 శాతం బిసిలను చూపించి మోసం చేశారన్నారు. అదే విధంగా నేడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా బిసి కులగణన నిర్వహించిందని అన్నారు. చాలా మంది నాయకుల ఇండ్లలోకి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహించలేదని, చాలా చోట్ల సర్వే నిర్వహించకున్న చేసినట్టు చూపారని అన్నారు. తెలంగాణలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వాళ్ళు, అగ్రవర్ణాలు బిసి కుల గణనకు సహకరించలేదని అన్నారు. అంతేకాక అగ్రవర్ణాలు సర్వే సిబ్బందిని ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. బిసిలు ఈ రాష్ట్రంలో 60 శాతముకు పైగా వున్నారని గుర్తు చేశారు. అలాగే ప్రత్యేకంగా మైనారిటీ రిజర్వేషన్లు వుండాలని, వారిని బిసి ముస్లింలుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు గండి కొడుతున్నారన్నారు. ఇప్పుడు ఇస్తున్నటువంటి బిసి జనాభా లెక్కల్లో కులగణలో బిసి జనాభా లెక్కలతో పాటు ముస్లిం బిసిలు అని చెప్పి ఏదైతే ఒక పదం వాడారో అది తప్పు అని, బిసి ముస్లింలు అనే పదాన్ని వెంటనే ప్రభుత్వం ఉప సంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై బిసి సంక్షేమ సంఘం తరపున బిసి కమీషన్‌ను కలుస్తామన్నారు. బిసి కుల గణనలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలను పూర్తిగా విస్మరిస్తున్నదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నాయకులు మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, సదానందం గౌడ్, ఐలయ్య యాదవ్, ప్రవీణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వేదం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రామ్ నగర్‌లోని వేదం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సరస్వతీ మాతను వేద పండితుల తో మంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం ప్రారంభించి నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక గుంటూరు పల్లిలోని శ్రీ ప్రెండ్లి పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల యందు కట్ట సంతోష్ చారి పురోహితునిచే సరస్వతీ పూజ ఘనంగా చేయడం జరిగింది.అంతేకాకుండా పూజ అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఫ్రీ అడ్మిషన్ మేళా ద్వారా ఏ విధమైన అడ్మిషన్ ఫీజు లేకుండా అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఇట్టి అడ్మిషన్ డ్రైవ్ ఇంకా ఇంకా రెండు రోజులు కొనసాగుతుందని పాఠశాల కరస్పాండెంట్ బండ శ్రీకాంత్ తెలియజేశారు.ఇట్టి అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోగలరు. అక్షరాభ్యాస కార్యక్రమంలో కరస్పాండెంట్ బండ శ్రీకాంత్ ప్రిన్సిపల్ బండ స్వప్న కోఆర్డినేటర్ బొడిగె శ్రీనివాస్ ఏవో ఆదోని ప్రతాపరెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## లలితా పాఠశాలలో అక్షరాభ్యాస, సరస్వతీ పూజ

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక ప్రకాశం గంజిలోని లలిత హై స్కూల్ నందు ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో పురోహితునిచే సరస్వతి పూజా కార్యక్రమం చేయించడం జరిగింది పూజ అనంతరం అడ్మిషన్ మేళా లో భాగంగా చిన్నారులకు ఎట్టి అడ్మిషన్స్ రుసుము లేకుండా అడ్మిషన్ తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండ శ్రీకాంత్, ప్రిన్సిపల్ స్వప్న బండ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆధ్యాత్మికంగా పూజలో పాల్గొని సరస్వతి మాత నృత్యాలు చేస్తూ ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## బ్లూ బెల్స్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా లోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున సరస్వతి దేవి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పండితులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించి చిన్నారులకు ఆశీర్వచనం అందజేశారు. తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పూజ చేసే ఆశీర్వదించారు. అందరూ బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆ చదువుల తల్లి అనుగ్రహం అందరి మీద ఉండాలని కోరుకున్నారు. అనంతరం అందరికీ తీర్థ ప్రసాదం పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్.ఎస్.వి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య-మానకొండూర్**



మండలంలోని గంగిపల్లి గ్రామం లోని శ్రీ సరస్వతి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆర్య సమాజ్ వేద పండితులచే సరస్వతి యజ్ఞ మహోత్సవంతో పాటుగా 200 మంది విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి, బాసర నుండి తీసుకువచ్చిన పలక బలపాలను పళ్ళు ఫలాలని కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి,ఉప సర్పంచ్ తాళ్ల పెల్లి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ చలిగంటి సంపత్, గ్రామ ప్రజలు పుర ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన చింతరెడ్డి అశోక్ రెడ్డి(45) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అశోక్ రెడ్డి 15 ఏళ్లుగా మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం సాయంత్రం దూలానికి ఉరి వేసుకున్నాడు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

## మామిడాలపల్లిలో వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

**సూర్య, వీణవంక**





వీణవంక మండలం మామిడాలపల్లిలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీ వెంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం రోజు వైభవంగా ముగిశాయి. సోమవారం సుప్రభాతసేవ, ఆరాధన, మహాపూర్ణాహుతి, చక్రస్నానం మహానివేదన, సాయంత్రం ద్వాదశారాధన, పుష్పయాగం, నాగవెల్లి, సప్తావరం, ధ్వజ అవరోహన, ఏకాంత సేవ పూజలు జరిగాయి. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సుజాత కిషన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రజిత పుల్లారెడ్డి, పండితులు శ్రీధరాచార్యులు, సంతోషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7న హైదరాబాద్ లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని పలు మిల్లుల్లో వారు పర్యటించారు. ఈ కార్యక్రమంలో కళామండలి డివిజన్ ఇంచార్జ్ తుంగ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు ఎర్ర శ్రీధర్, నాయకులు బొడ్డు సంజీవ్, ఎర్ర రాజ్ కుమార్, మొలుగు శ్రీనివాస్, ఎర్ర నాగరాజు, అనిల్, హమాలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వైన్ షాప్‌లపై మున్సిపల్ అధికారుల దాడులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు వైన్సులపై మున్సిపల్ అధికారులు సోమవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైన్స్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడం పట్ల వారు వైన్స్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర వైన్స్, మందాకిని వైన్స్ యజమానులకు రూపాయలను జరిమానగా విధించారు. మరోసారి పారిశుధ్యం సక్రమంగా లేకపోతే షాపులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కే. సమ్మయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వార్డు అధికారులు ఆర్. బాలగంగాధర్ తిలక్, సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ పి.వినయ్, సానిటరీ జవాన్లు ఆర్. సుధీర్, ఎ. రమేష్, పి. అనిల్ కుమార్, టి. కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**- ఎస్ఐ తోట తిరుపతి**

**సూర్య, వీణవంక**



క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు, మానసిక వికాసానికి దోహదం చేస్తుందని వీణవంక ఎస్ఐ తోట తిరుపతి అన్నారు. వీణవంక మండలం రెడ్డిపల్లికి చెందిన అడిగొప్పుల సాయితేజ లండన్‌లో ఉంటున్నాడు. కాగా రూ.25 వేల విలువ గల క్రీడా సామాగ్రి పంపించగా ఎస్ఐ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. అనంతరం షటిల్ టోర్నమెంటును ఎస్ఐ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో అడిగొప్పుల సంపత్, మాజీ ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలకు రూ.7.63 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ లో వినాయక మండపాలు నిర్మించాలని యాజమాన్యం నిర్ణయించింది. దీనికి గాను రూ.7.63 లక్షల నిధులు కేటాయించారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు టెండర్లు పిలిచారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిపారు. వసంత పంచమి విశిష్టత గురించి ఎలా పూజ చేస్తే మంచిది అనే విషయాల గురించి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు పురోహితులు మంత్రోచ్ఛరణలతో వివరించారు. చదువుల తల్లికి అక్షర నీరాజనం– వసంత పంచమి విశిష్టత, పూజా విధానం విద్యార్థుల కోసం వివరించారు. వసంత ఋతువు ఆరంభంలో వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధనకు శ్రేష్టమైనది. వసంత పంచమి సందర్భంగా ఈ కథనంలో వసంత పంచమి విశిష్టత, వసంత పంచమి పూజా విధానం గురించి చెప్పరు. చదువుల తల్లి జన్మదినమే శ్రీ పంచమి హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్ల పక్షంలో ఐదో రోజు అయిన పంచమిని వసంత పంచమిగా జరుపుకుంటాం. వసంత పంచమినే శ్రీ పంచమి అని కూడా అంటారు. పురాణాల ప్రకారం సరస్వతీ దేవి జన్మించిన రోజునే మనం శ్రీ పంచమిగా జరుపుకుంటాం. వసంత పంచమిని ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 :28 నిమిషాలకు మాఘ శుద్ధ పంచమి తిథి మొదలై, ఫిబ్రవరి 3 వ తేదీ సోమవారం ఉదయం 10 :13 నిమిషాల వరకు ఉంది. సూర్యోదయంతో తిథిని అనుసరించి పండుగలు జరుపుకోవాలి కాబట్టి ఫిబ్రవరి 3 వ తేదీనే వసంత పంచమి పండుగ జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు అని ఆన్నారు. ఈ రోజు ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు పూజకు శుభ సమయం.

**- వసంత పంచమి విశిష్టత**

సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. పేర్లు వేరైనా పండుగ ఒక్కటే అన్నారు. వసంత పంచమి రోజును దేశంలోని అనేక ప్రాంతాలలో వాగీశ్వరి జయంతి, రతి కామ మహెూత్సవం, వసంతోత్సవం ఇలా రకరకాల పేర్లతో అనేక ఉత్సవాలను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఇవి తప్పకుండా చేయాల్సిందే! పరమ పవిత్రమైన వసంత పంచమి రోజున ప్రతి ఒక్కరూ కొన్ని పనులు తప్పనిసరిగా చేయాలని పెద్దలు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం ఖచ్చితంగా లభిస్తుందని విశ్వాసం. అవేమిటంటే సరస్వతీ దేవి పూజా సమయంలో కొత్త పుస్తకాలు, పెన్ను లేదా పెన్సిళ్లను పూజించాలి. అదే విధంగా ఈ రోజున కళలకు ఉపయోగించే వస్తువులను కూడా పూజిస్తారు. ముఖ్యంగా సంగీత వాయిద్యాల వంటి వాటిని ఈ రోజు ప్రత్యేకంగా పూజించడం వలన కళలలో నిష్ణాతులు అవుతారని విశ్వాసం అన్నారు. వసంత పంచమి రోజున దేవాలయాలతో పాటు పాఠశాల, కళాశాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అన్నారు.



**- వసంత పంచమి పూజా విధానం**

వసంత పంచమి రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి శుచియై సరస్వతీదేవి పటాన్ని గంధం, కుంకుమలతో అలంకరించాలి. ఈ రోజున సరస్వతీ దేవిని పసుపు రంగు పూలతో అష్టోత్తర శతనామాలతో అర్చించాలి. అలాగే పసుపు రంగు వస్త్రం, పసుపు రంగులో ఉండే ప్రసాదాలను అమ్మవారికి సమర్పించాలి. అలాగే ఈ రోజు సరస్వతి ఉపాసన చేసేవారు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగులోని ఆహారాన్ని తినడం వల్ల శుభ ఫలితాలొస్తాయని అన్నారు. ఈ రోజు అమ్మవారికి ఇష్టమైన కుంకుమ పువ్వు కలిపిన పాయసాన్ని నివేదించాలి. సరస్వతి దేవికి అక్షర నీరాజనం సరస్వతీ దేవి ఆశీస్సులు పరిపూర్ణంగా లభించాలంటే అమ్మవారిని 'సరస్వతి నమస్తుభ్యం వరదే కామ రూపిణి' అనే ప్రార్ధన శ్లోకాలతో పాటు సరస్వతి అష్టోత్తర శతనామాలతో గాని, సహస్రనామాలతో గాని అర్చించాలి. తొలగిపోయే గ్రహదోషాలు అంతే కాదు జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, చంద్రుడు, గురుడు, శుక్రుడు, బుధ గ్రహాల దోషాలు ఉండే వారు వసంత పంచమి రోజున పూజలు చేయడం వల్ల ఆ గ్రహాల ప్రతికూల ప్రభావం నుంచి తప్పించుకోవచ్చు. ఈ నియమాలు తప్పనిసరి వసంత పంచమి రోజు సరస్వతీ దేవి ఆరాధన చేసేవారు సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. మద్యం, మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఇలా చేయడం వల్ల ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు మనకు పరిపూర్ణంగా లభించి సకల విద్యలు, సకల కళలు మన సొంతమవుతాయి. విద్యార్థులు పరీక్షలలో మంచి విజయాలను సొంతం చేసుకుంటారు. అక్షరాభ్యాసం శ్రీ పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యావంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ఆలయాలలో ఇలా వసంత పంచమి రోజు బాసర, వర్గల్ వంటి ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. అలాగే సరస్వతి దేవి సమక్షంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు ఘనంగా జరుగుతాయి. మనందరం కూడా ఈ వసంత పంచమి రోజున సరస్వతి దేవిని పూజిద్దాం. సకల జ్ఞానాన్ని పొందుదాం. ఆ చదువుల తల్లి దీవెనలు అందరి మీద ఉండాలని కోరుకుంటూ మన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపక బృందం, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్‌కు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావుని పదవీకాలం ముగిసిన సందర్భంగా భాగ్యనగర్ కాలనీవాసులు ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. నర్రా నరొత్తం రెడ్డి, దొగ్గలి శ్రీధర్, వాయిల రాజ్ కుమార్, దుంపట్ట పల్లి శివకుమార్, మాధవరపు నరేందర్, ఆసంపెల్లి అనిల్ కుమార్, ఎన్ సాయి విష్ణు, డి. శివకుమార్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి పనులకు కృషి చేసిన వ్యక్తి, స్నేహశీలి మృదుస్వభావి అటువంటి వ్యక్తికి సన్మానించడం మా కాలనీవాసుల అదృష్టంగా భావిస్తున్నామని తాను ఏ కష్టం వచ్చినా చెప్పిన వెంటనే స్పందించి నేనున్నానని అండగా ఉండి తన కష్టంగా భావించే వ్యక్తి వంగపల్లి రాజేందర్ అభివృద్ధికి మారుపేరు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు.

## కిడ్జి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలోని కిడ్జి ప్రయివేటు పాఠశాలలో సోమవారం వసంత పంచమి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోర్తాడ్ ఉదయ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆనంతరం నూతన విద్యార్థిని,విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ గణిత పోటీలో వోవెల్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**



విశ్వం ఎడ్యు టెక్ సంస్థ, అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీలను ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పాఠశాలల నుండి సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో వోవెల్స్ స్కూల్ విద్యార్థులు జె.రితిక్ రెడ్డి, 7 వ తరగతి, ఎన్.అశ్విన్ రెడ్డి, 4వ తరగతి, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఇందులో ఎన్. అశ్విన్ రెడ్డి, 4వ తరగతి విద్యార్థి జూనియర్ లెవెల్–3లో ప్రోత్సాహక బహుమతి గెలుపొందారు. విద్యార్థులకు విశ్వం ఎడ్యు టెక్ సంస్థ నిర్వాహకులు ట్రోఫీలను, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వోవెల్స్ పాఠశాల యాజమాన్యం, అబాకస్ ట్రైనర్ స్రవంతి, మాధురి పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**సూర్య సారంగపూర్**



మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జగిత్యాల జిల్లా ఉపవాద్యా ధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారిని డాక్టర్ రాధా, సీనియర్ వైద్య సిబ్బంది ఉన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. వసంత పంచమిని పురస్కరించుకుని వేదపండి తులచే సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడింది. అలాగే విద్యార్థులు పసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం ప్రసాద్, టి.యస్.వి.రమణ హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ రంగోత్సవ పోటీలలో పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధురా నగర్‌లోని సాయి విన్నర్స్ ఎడ్జ్, సురభి కాన్వెంట్ విద్యార్థులకు ఆర్ట్ టీచర్ కె. రామానుజాచారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ లెవెల్ రంగోత్సవ్ డ్రాయింగ్ అండ్ కలరింగ్ కాంపిటీషన్ నిర్వహించిన్నట్లు కరస్పాండెంట్ టి.మల్లయ్య తెలిపారు. ఈ పోటీల్లో 21 మంది సురభి కాన్వెంట్ హైస్కూల్, సాయి విన్నర్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి నేషనల్ లెవెల్‌లో మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు గాను ఆర్ట్ టీచర్ కె.రామానుజాచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వసంత పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని, సరస్వతి దేవికి వేద మంత్రాలు, శ్లోకాలు పఠిస్తూ పూజ నిర్వహించారు. స్కూల్ అసెంబ్లీలో, స్కూల్ చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్ రావు దీపం వెలిగించి, సరస్వతి దేవిని ప్రార్థించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన పరంగా అభివృద్ధి చెందాలని, సరస్వతి దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని, భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో భక్తి భావనతో పాటు భారతీయ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్లో వసంత పంచమి అమ్మవారి జన్మదినం సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగింది. మాధవ శర్మ సరస్వతీ మాత పూజ గావించారు. అనంతరం విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు,విద్వత్ సమితి సభ్యులు శ్రీరామోజు రవి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణా చారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ,సహ కార్యదర్శి కొండ గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వం రావు తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## నూతన గ్రామ పంచాయతీ కోసం ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి మధిర గ్రామం బావాజీపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను గ్రామస్థులు సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

# పట్టించుకోని ఉన్నత అధికారులు

## - మండలంలో అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు - అధికారుల పర్యవేక్షణ కరువు

**సూర్య, వీణవంక**

చిన్నారుకు ప్రాథమిక విద్యతో పాటు, పౌష్టికా హారం అందించేందుకు ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. మంచి ఆశయంతో పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్న కిందిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. సోమవారం ప్రభుత్వ



పాఠశాలలు ఆప్షనల్ హాలీడేగా సెలవు తీసుకు న్నాయి. కానీ అంగన్ వాడి కేంద్రాలకు సెలవు లేకున్నా పాఠశాలల ఆవరణలో నడిపే కేంద్రాలతో పాటు బయట అద్దె గదులలో నడిపే కేంద్రాలు సైతం తెరుచుకోలేదు. మండలంలో యాభై వరకు అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. సెలవు లేకున్నా అంగన్ వాడి కేంద్రాలు తాళం వేసి ఉండటంపై వారికి విధుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఓ అంగన్ వాడి ఉపాధ్యాయురాలు ఇంట్లో ఉందని బంద్ చేసి వెళ్ళిపోయినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. వీణవంక, కనపర్తి, బేతిగల్, రెడ్డి పల్లి, వల్భాపూర్ తదితర గ్రామాలలోని కేంద్రాలతో పాటు అన్ని



గ్రామాలలో తాళం వేసి ఉండటం గమనార్హం. ఈ విషయంపై శ్యామలా దేవిని అడుగగా సోమవారం అంగన్ వాడి కేంద్రాలకు సెలవు లేదని అన్నారు. ఓ అంగన్ వాడి ఉపాధ్యాయు ాలు ఇంట్లో ఫంక్షన్ ఉందని బంద్ చేసి వెళ్లినట్లు తెలిసిందని, విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు

## - బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలి - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో బిల్లు పెట్టాలి ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతి బాపులే జయంతి సందర్భంగా కరీంనగర్ లోని పులే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసన సభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్తుందనీ2011 నుంచి 14 వరకు 20 లక్షల



ఇల్లు పెరిగితే... 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి అని అన్నారు. 2023 వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులే 13 లక్షల 78 వేల ఇచ్చిందనీ కానీ ప్రభుత్వం మాత్రం కనీసం 12 లక్షలు పెరిగినట్లు కూడా చూపించడం లేదనీ అన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందనీ..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారనీ ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేయి వేసుకుని చెప్పాలనీ అన్నారు. జనాభా లెక్కలపై అనుమానం ఉందనీ.మీరు చేసిన లెక్కలు కరెక్టే అయితే... సర్వేలో తానిచ్చిన వివరాలు, నా పేరు ఆధార్ కార్డు కొడితే రావాలనీ అన్నారు..మూడు కోట్ల 50 లక్షల మంది సర్వే రిపోర్ట్ లు వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచాలనీ...నమోదు చేసుకొని వారికోసం 15 రోజులు అవకాశం ఇవ్వాలని అన్నారు. బీసీ ఘననపై మంత్రివర్గ సమావేశం వెంటనే అసెంబ్లీ సమావేశం, సమావేశంలో లఘు చర్చ అని అంటున్నారని.. బీసీ జనాభా అంటే చిన్న చూపా అని ప్రశ్నించారు. మీ లెక్కల ప్రకారమే 46.2 శాతం ముస్లిం మైనార్టీల 10% మొత్తం 56% బీసీలకు రిజర్వేషన్ కల్పించండి అని రానున్న స్థానిక ఎన్నికలలో 56 శాతం బీసీ లకు రిజర్వేషన్ ఇచ్చే ఎన్నికలకు వెళ్ళాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పై నేపం నెట్టి ఎన్నికలను దూరం చేసే ప్రయత్నం చేయకండనీ.. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంకా మిస్ అయిన వారి కోసం మళ్ళీ అవకాశం ఇవ్వాలి అని అన్నారు. అసెంబ్లీ తర్వాత బీసీ సంఘాలను కలుపుకొని బీసీ సాధికారత, రాజకీయంగా బీసీలకు జనాబా ప్రాతిపదికన రిజర్వేషన్ దక్కే వరకు పోరాడుతాం అని అన్నారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర కీలకం

## - జిల్లా అశోక్ కుమార్ - ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు . జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల కృషి



ఎంతో ఉందని అభినందించారు. ముఖ్య .ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పి భీమ్ రావు ఎస్పీ కి వివరించారు. ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మొబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అక్కడ



పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరి ష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియ జేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ పరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరిం చేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరిం చారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్ర మా న్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,వేణు, రిజర్వ్ సబ్-ఇన్స్పెక్టర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## - ప్రజావాణి ఫిర్యాదులు :32 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డితో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి నమస్తుభ్యం ఘనంగా సరస్వతి హెూమం

## - సరస్వతి అలంకరణలో దుర్గాభవాని అమ్మవారు.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వసంత పంచమి సందర్భంగా సోమ వారం కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీ దుర్గభవానీ ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంక రించారు. వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో సరస్వతి హెూమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగంలో అమ్మవారి సన్నిధిలో చిన్నా రులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ అడ్మినిస్టేటర్ రాధాకృష్ణ స్వామి. ఆలయ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి. ఉపాధ్యక్షులు ఎడవెల్లి విజయేందర్ రెడ్డి. కోశాధికారి నీరుమల్ల తిరుపతి, కమిటీ సభ్యులు పల్లెర్ల శ్రీనివాస్‌లతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వసంత పంచమి మహెూత్సవ వేడుకలు

## - శ్రీమహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వసంత పంచమి సందర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి , చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాసరస్వతి అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అక్షర స్వీకార , పుస్తక పూజల కోసం చిన్నారులు, విద్యార్థులు భారీగా తరలివచ్చారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో సోమవారం రోజున వసంత పంచమి మహెూత్సవ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7 గంటలకు శ్రీ మహా సరస్వతి దేవి పూజ, అభిషేకం, కుంకుమార్చన, ఉదయం 8 గంటలకు విద్యార్థుల సామూహిక పుస్తక పూజలు, చిన్నారుల అక్షర స్వీకారము కార్యక్రమాలను కన్నుల పండుగ చేపట్టారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన శ్రీ మహా సరస్వతి అమ్మవారితోపాటు శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ అమ్మవార్లు దేవాలయంలో కొలువుతీరి ఉండడంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టారు.



### మహిళా హత్య కేసులో

# అదృశ్యమైన బాలుడిని కనిపెట్టి నానమ్మ, తాతలకు అప్పగించిన కరీంనగర్ రూరల్ డివిజన్ ఏసీపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27 వ తేదీన గుర్తుతెలియని హత్యగావించ బడిన మహిళా మృతదేహం కలదని సమాచారం మేరకు, ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగేల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. విచారణలో భాగంగా మృతదేహం గురుంచి మీడియా ద్వారా ప్రకటన తెలపగా మృతురాలు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేట కు చెందిన మమత (25) అని గుర్తించిన పోలీసులు, భర్త భరత్ మరియు అతని బంధువులు మృతదేహాన్ని గత నెల 29వ తేదీ స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించుకున్నారు. ఇదిలా ఉండగా మృతురాలు మరియు ఆమె భర్త అయిన భరత్ ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని, వారికి నాలుగు సంవత్సరాల బాలుడు సంతానం కలడని తెలిసింది. అయితే భార్యభర్తల ఇరువురికి మనస్పర్ధాల కారణంగా ఇరువురు గత 4 నెలల నుండి వేరు వేరుగా జీవిస్తున్నారని, అయితే మృతురాలు తన కొడుకు (4) తో కలిసి మంచిర్యాలలోని ఆమె బంధువుల ఇంటిలో నివసిస్తున్నదని తేలింది. గత నెల 25 న మంచిర్యాలలోని బంధువుల ఇంటి నుండి బయటకెళ్ళాస్థానని బాలుడితో సహా బయటకు వెళ్లిన మమత హత్య గావించబడి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో శవమై తేలింది. ఈ ఘటనలో మృతురాలైన (మమత) తల్లి వెంట వున్న బాలుడు అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న గంగధార పోలీసులు చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ మరియు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత సిబ్బంది తో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై లో ఒక హోటల్ నందు నిందితులు తలదాచుకున్నారని, వారితో పాటే బాలుడు కూడా ఉన్నాడని గుర్తించి ఆదివారం నాడు పథకం ప్రకారం వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా, అది గ్రహించి అప్రమత్తమైన నిందితులు బాలుడు అక్కడే హోటల్ రూమ్ లో వదిలేసి పారిపోయారు. బాలుడుని జాగ్రత్తగా అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకువచ్చామని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తెలిపారు. ఆ బాలుడిని సోమవారం నాడు కరీంనగర్ రూరల్ ఏసీపీ, ఏఎస్పీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో బాలుడి నానమ్మ మరియు తాతయ్య లయిన మేడ రాంచందర్ (49), మేడ లక్ష్మీ(44) లకు రూరల్ ఏసీపీ కార్యాలయంలో అందించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతున్నదని ఈ హత్యకు కారణమైన నిందితులని అతి త్వరలో పట్టుకుంటామని, ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు మీడియా ద్వారా ప్రజలకు తెలుపుతామని సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- టి ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి అంజయ్య పిలుపు**

**సూర్య-కోరుట్ల రూరల్**



ఏడవ తారీఖున హైదరాబాదులో నిర్వహించబోయే లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన మాదిగ మాదిగ ఉపకులాల నా మహిళా సోదరీమణులు డప్పు కళాకారులు పెద్ద ఎత్తున ఊరు రా వాడ వాడ నుండి వేలాది మంది వివిధ ప్రాంతాల నుంచి తరలి రావాలని, తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య పిలుపునిచ్చారు, గత 30 సంవత్సరాలుగా అలుపెరుగకుండా పోరాటం చేస్తున్న శ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో వెంట నడిచి మేము సైతం అంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఉద్యమకారులు ప్రతి ఊరు నుండి వాడనుండి. పెద్ద ఎత్తున తండోపతండాలుగా కదలి రావాలని, ఈ కార్యక్రమాని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ నాయకులు ఎర్ర శంకర్ మాదిగ, నక్క రాకేష్ మాదిగ, కర్ర రాజేష్ మాదిగ, మహా తేజ మాదిగ, అజయ్ మాదిగ రాజన్న మాదిగ, శంకర్ మాదిగ, లక్ష్మణ మాదిగ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ తెలంగాణకు మొండిచేయి చూపింది

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య-కోరుట్ల**



కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపించిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విప్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్డూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల కోట్ల రూపాయల అప్పు చేసిందని అయినా ఈ బడ్జెట్‌లో కూడా తెలంగాణకు మొండి చేయి చూపించిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ తదితరులతో పాటు జువ్వాడి కృష్ణారావుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, లక్ష్మీనారాయణ, నయం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**- డిఈవో కే రాము**

**సూర్య జగిత్యాల**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 10వ తరగతి ప్రతిభ పరీక్ష పత్రాలను జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కె రాము సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వారి సిలబస్ పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలు నిర్వహించే నాయకత్వాన్ని ముందుగా అభినందిస్తూన్నాము విద్యార్థి ఉద్యమాలే కాకుండా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి చేస్తున్న కృషిని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇట్టి పరీక్షలు వ్రాసే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించే విధంగా తోడ్పడాలని కోరారు. వీటి వల్ల విద్యార్థులు భవిష్యత్ లో పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి మల్టిపుల్ ప్రశ్నలు ఏ విధంగా ఉంటాయి బాబ్లింగ్ చేసే విధానం టీఎస్ ఆర్జెసి, పాలీసెట్ లాంటి పరీక్షలు రాసే విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రోత్సహించార్ను. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అక్రమ్, కౌన్సిల్ నాయకులు ప్రణయ్, ఆసిఫ్ రాజేందర్ కోరుట్ల పట్టణ కన్వీనర్ ఘని, షోయబ్, అనాస్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గంబీర్ పూర్ గ్రామంలో సోమవారం నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అర్చకులు మంత్రోచ్ఛరణల మద్య ఆలయ నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గట్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి పల్లి రాజేశం, తాజా మాజీ సర్పంచి పోతు సిందుజ – రాజశేఖర్, మాజీ ఉప సర్పంచి జవ్వాజి శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**



సంఘ మహేశ్వర సరస్వతి ఆలయం సంగేములో వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతి అమ్మ వారికి పాతకాలమే అభిషేక అర్చనలు నిర్వహించారు అనంతరం అక్షరాభ్యాసాలు నిర్వహించారు. చిన్నపిల్లలందరికీ పలక బలపాలు, కాఫీ కలాలనులను దాతలు అందజేశారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



సకల విద్యా స్వరూపిణి జ్ఞాన ప్రధాయిని సరస్వతీయేనని మాఘ పంచమి వసంత పంచమి రోజున చిన్నా పెద్ద తేడా లేకుండా సరస్వతి దగ్గర పుస్తకాలు పెన్నులు పెట్టి ఆరాధిస్తారు. వసంత వేడుకలు పురస్కరించుకొని మండలంలోని పలు విద్యాలయాల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతికపల్లి సాయి శ్రీ విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులు సరస్వతి పూజ చేసి విద్యాబుద్ధులు కలగాలని ఉన్నత స్థాయికి ఎదగాలని అమ్మవారిని కోరుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అక్షరాభ్యాసాలు చేసి పలకలు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వల్లాల భార్గవి వెంకట రమణ, రాకేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎక్సామ్స్ కిట్లను అందించిన మాజి జడ్పీటిసి కూతురు, అల్లుడు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడి మ్యాల మండలం లోని రాంసాగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలొ చదువు తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం కొడిమ్యాల మాజి జడ్పీటిసి కూతురు డాక్టర్ అర్చిత అల్లుడు డాక్టర్ మిత్ర రావులు ఎక్సమ్స్ కోసం అవసరం ఆయిన పూర్తి సామాగ్రిని ప్యాడ్లు, పెన్నులు,పుస్తకాలతొ పాటు అల్పాహారం కోసం ఐదు (5) వేల రూపాయల నగదును అందిం చారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటిసి పుణుగోటి ప్రశాంతి, మాజి సర్పంచ్ పుణుగోటి కృష్ణారావు, మాజి ఎంపిటిసి జగన్ మోహన్ రెడ్డి, అంజయ్య,ఉపాద్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల్ పరిషత్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం వసంత పంచమి సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన నడిమిట్ల సత్యనారాయణ జ్ఞాపకం వారి కూతురు కుమారుడు నడిమిట్ల విజయలక్ష్మి నడిమెట్ల యుగేందర్ లు విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోటుబుక్కులను అందించారు. 2005 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతి ఏటా వసంత సందర్భంగా విద్యార్థులకు తమ వంతుగా సహాయం చేస్తున్న పేర్కొన్నారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన చుక్క అంజి కూడా తన వంతు సాయంగా పిల్లలకు నోట్ బుక్కులు పలకలు అందించారు. ఈ కార్యక్రమంలో కోండ్ర రామచంద్ర రెడ్డి,గుర్రాల రాజేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన ప్రసాద్, చుక్క అంజి, పూర్వ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, లక్ష్మీరాజం, ఉపాధ్యాయ బృందం, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## రాజగోపుర నిర్మాణానికి ఆర్థిక సహాయం

**సూర్య సారంగపూర్**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ రాజగోపుర నిర్మాణానికి సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన రజిత దంపతులు తమ వంతుగా 25,116 రూపాయలు ఆలయ అర్చకులు కైలాసంకు అందించారు. అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన మాటేటి శశిధర్ పద్మ దంపతులు పదివేల ఒక 10,016 తమ వంతుగా రాజగోపుర నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలురాజు, కోనాపూర్ సొసైటీ సింగల్ విండో గురునాథం మల్లారెడ్డి, మహేష్, రజనీకాంత్ ఉన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి 20 సంవత్సరముల జైలు శిక్ష రూ 2000/- జరిమాన.

## - బాధిత మైనర్ బాలికకు 2 లక్షల రూపాయలు పరిహారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
జగిత్యాలపట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు సుంకల శ్రీనివాస్( 21) కు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు నిందితుడికి 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో, %ూజు/ూ (ూూూ)ాూ౨ివఅఎవత్ ఖ్మ% చట్టం కింద జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ జయేశ్ రెడ్డి కేసు నమోదు చేయగా డిఎస్పి వెంకట రమణ, డీఎస్పీ ప్రకాశ్ కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ సోమవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రెండువేల జరిమాన, బాధిత బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు



ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డిఎస్పి లు వెంకట రమణ, .ప్రకాశ్, ఇన్స్పెక్టర్ జయేశ్ రెడ్డి , ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ కిరణ్, శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

## - పలు ఫిర్యాదులను పరిశీలించిన - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు గ్రీవెన్స్ చేయను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

## - సామూహిక అక్షరాభ్యాసాలు - పుస్తక పూజ, విజయ కంకణ ధారణ - బంగారు కిరీటం బహుకరణ

**సూర్య -తోరుట్ల**
పట్టణంలోని జ్ఞాన సరస్వతీ దేవాలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతీ మాత జన్మదినమైన వసంత పంచమిని పురస్కరించుకుని శ్రీ జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు గౌతం శర్మ, వినయ్ శర్మల వైదిక నిర్వహణలో సరస్వతీ అమ్మ వారి మూలవి రాట్టుకు, ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం విద్యా ర్థులకు అక్షరాభ్యాసం, పుస్తక పూజ, విజయ కంకణ ధారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు నిలయం, జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ మాత జన్మదినం రోజున అక్షరాభ్యాసం, పుస్తక పూజ చేయడం వల్ల ఉత్తమ విద్యతో పాటు పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అనంతరంస్థానిక వాస్తవ్యులు విక్టరీ సెల్ పాయింట్ అధినేత మచ్చ వెంకటరమణ - వాణి దంపతులు 21 గ్రాముల బంగారు కిరిటాన్ని బహుకరించారు. ఉత్సవ దాతలుగా పిస్సంశెట్టి శ్రీనివాస్ - జ్యోతిర్మయి దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె గంగాధర్ చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు గద్దం మధు, బెజ్జారపు రాజు, గాజంగి లక్ష్మీపతి, అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, కల్లూరి సాయి ,పులిహోర ప్రసాద వితరణ లో శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# అడ్రియాల స్టీల్ బ్రిడ్జి కు రూ.7.59 లక్షలు

**సూర్య సెంటినరీ కాలనీ**
అడ్రియాల గని స్టీల్ బ్రిడ్జి మరమ్మత్తులకు యాజమాన్యం నిధులు కేటాయించారు. రూ.7.59 లక్షల నిధులను కేటాయించగా, టెండర్లు పిలిచారు. ఈ బ్రిడ్జి వద్ద మరమ్మత్తులు చేయాలనీ ఏపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర్ రావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ప్రతిపాదనలు పంపించారు.





# హలో మాదిగ.. చలో హైదరాబాద్

## - లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు..

**సూర్య - కథలాపూర్**
హలో మాదిగ చలో హైదరాబాద్ అంటూ మండల కేంద్రంలో సోమ వారం తహశీల్దారు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ గా వర్గీకరణ సాధిస్తామంటూ వెళ్లారు.ఈ సందర్భంగా మాదిగ సంఘం మండల అధ్యక్షుడు కలిగోట రాజం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెడ్డు శేఖర్ లు మాట్లాడుతూ ఈ నెల 7న బహుజన నాయకుడు, ఆరోగ్య శ్రీ పథకం ఆలోచన రూప కర్త, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు - వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగ, మాదిగ జాతి ఉప కులాల ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని పేర్కొన్నారు.30 సంవత్సరాల నుండి మాదిగ జాతి, దాని ఉప కులాల కోరకు అలుపెరుగని ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మన హక్కులను మనమే సాదించుకోవడానికి ప్రతి ఒక్కరు సభ కు రావాలని అన్నారు. అంతకు ముందు వందల మంది డప్పుల శబ్దంతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల మాదిగ నాయకులు మారంపల్లి వినోద్, మొలిగే శ్రీనివాస్, చెల్లపల్లి అంజయ్య, నల్లూరి కిషన్, నల్ల గంగాధర్, బాలే నీల కంఠం, కాశవత్తుల లక్ష్మి రాజం, శనిగారపు గణేష్, పోడేటి అర్జున్ పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి గాయాలు ...

**సూర్య-పెద్దపల్లి రూరల్**
మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో వద్ద కొండ లక్ష్మయ్య అను గీత కార్మికుడు తాడిచెట్టు ఎక్కు తూ ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే పెద్దపల్లి సివిల్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కొరకు తోటి గీత కార్మికులు తరలించారు . నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల కోరారు.



# నాంది చారిటబుల్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు.

## - రక్తదాన శిబిరం, చెంచులకు దుప్పట్ల పంపిణి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వసంత పంచమి వేడుకలు నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.1992బి1993 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఒక ట్రస్ట్ గా ఏర్పడి కార్యక్రమాలు చేస్తున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు ట్రస్ట్ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. వసంత పంచమి సందర్భంగా చదువులు చెప్పిన గురువులను సన్మానించి పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. .అనంతరం నిరుపేదలైన చెంచు కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ 1992-1993 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులం అందరం నాంది చారిటబుల్ ట్రస్ట్ గా ఏర్పడి గత పది సంవత్సరాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజు పాఠశాలలో పూర్వ విద్యార్థుల అందరం కలుసుకొని వసంత పంచమి వేడుకలు జరుపుకొని ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులందరు ప్రతి సంవత్సరం ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాంది చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లూరి హరిప్రసాద్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి నాయకులు మాదాస్ సతీష్, కర్ణాకర్, ఇబ్రహీం ,సాగర్, దేవయ్య ట్రస్ట్ సభ్యులు మహిళలు తదితరులు ఉన్నారు.





# మంథనిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## - గోదావరి నది తీరంలో శ్రీ బాల సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**సూర్య మంథని**
చదువుల తల్లిగా పిలువబడే శ్రీ సరస్వతి దేవి ఆవిర్భావ దినోత్సవం పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం మంథని గోదావరి నది తీరంలో గల శ్రీ బాల సరస్వతి ఆలయంలోని అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ రోజున అమ్మవారికి మామిడి పువ్వులు సమర్పించుకుంటే అమ్మవారి కృపా కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రాలలో చెప్పబడింది. చదువుల తల్లి పుట్టిన రోజు సందర్భంగా వందలాదిమంది భక్తులు తమ పిల్లలకు ఆలయంలో అక్షరాభ్యాసం తొలి పలుకులు రాయించారు. శ్రీ సరస్వతి దేవి అంటే అందరికీ ఇష్ట దైవమని, ఈరోజు వసంత ఋతువు ప్రారంభమవుతుందనీ,. అలాగే ఈ తొమ్మిది రోజులు వసంత నవరాత్రులు జరుపుకుంటారు. ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ సరస్వతీ మాతను పూజిస్తే జీవితంలోని అన్ని కష్టాలు తొలగి పోతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. సరస్వతి దేవి మనం చేసే మంచి పనులకు సంతృప్తి చెంది విద్యనిస్తుంది. సంవత్సర కాలంలో మూడు అత్యంత విశిష్టమైన తిథులకు అత్యంత ప్రాధాన్యత నెలకొంది. వాటిలో వసంత పంచమి, అక్షయ తృతీయ, ధన త్రయోదశి ఎంతో ప్రాధాన్యత కలిగినది. వసంత పంచమి రోజున రాజ శ్యామల యాగం చేస్తే అంతా మంచి జరుగుతుందని శాస్త్రాల్లో చెప్పబడింది. సమస్త సృష్టిలో జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీ సరస్వతి అమ్మవారిని మాతంగి మాతగా కూడా పిలుస్తారు. మాతంగ మహాముని పుత్రిక అయిన సరస్వతి మాత కృపాకటాక్షం సిద్ధించాలంటే శ్రీ సరస్వతీ మాత ఆలయంలో అమ్మవారికి మామిడి పూత సమర్పిస్తే ఆమె ఎంతో సంతృప్తి చెందుతుందని ఈ సందర్భంగా వసంత పంచమి వేడుకలు నిర్వ ఉన్న హిస్తున్నట్లు వారు తెలిపారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు, 695 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు, 53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి. హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 495 మంది ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గోంటున్నారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 న మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17న అందించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు,పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్య క్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## నూతన నియామకం

**సూర్య చందుర్తి**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ల ఆదేశాల మేరకు సోమవారం రోజున చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ కార్యవర్గ నియామకాన్ని చందుర్తి మండల అధ్యక్షులు మొకిలె విజయేందర్ ఆధ్వర్యంలో నియామకం జరిగిందని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మర్రి మల్లేశం (షిరిడి), పెరిక గంగరాజు లుగా నియమించడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా లోకోజు సతీష్, ఎల్లాల తిరుపతిరెడ్డి, మటకం మల్లేశం, చింతకుంట గంగాధర్, లను నియమించడం జరిగిందన్నారు. కార్యదర్శులుగా పరశురాములు, నరేష్, బాపురెడ్డి,శ్రీనివాస్,మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా మల్లేశం, బద్రి, కమలాకర్, శ్రీనివాస్ లను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు మొకిలి విజయేందర్ తెలియజేసారు.

## దేవాలయాలలో వసంత పంచమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో వసంత పంచమిని పురస్కరించుకొని రామాలయంలో సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో వసంత పంచమిని పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సోమ వారం ఘనంగా జరిగాయి. సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సాముా హిక అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హెూమ ము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు.చిన్నారులు వివిధ సాంప్ర దాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాగ్దేవిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలము జోగాపూర్ గ్రామం లోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి వేడుకలు సోమవారం రోజున ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ... చదువుల తల్లి సరస్వతి అమ్మవారి కృపాకటాక్షాలు పిల్లల అందరి పైన ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు సరస్వతి పూజను దీపారాధన, గణనాథుని శ్లోకాలతో పూజలు చేశారు. అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- క్యాన్సర్ పై అవగాహన**

**- జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి అన్నారు. మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో జిల్లా న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంకు జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను వరకట్నం కోసం వేధిస్తే శిక్షార్హుల అవుతారని అన్నారు. మద్యం కు బానిస కాకుండా యువత దుర అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, అడ్వకేట్ శరత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ చేయూత

**- రూ. 9వేలు అందజేత**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దండ్ల నర్సింలు అనారోగ్యంతో గత నెల 27న మృతి చెందాడు.

## కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ హక్కులను యాజమాన్యం వెంటనే అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ అన్నారు. ఆర్జీ-2,3 డివిజన్ లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు సుమారు 30 వేల మంది పనిచేస్తున్నారని, వీరికి సింగరేణి కంపెనీలో ఫ్యాక్టరీ యాక్ట్ సిస్టం కానీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వలన ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ హక్కులు రావలసిన సౌకర్యాలు అమలు కాక వీళ్ళు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వీళ్ళు శ్రమదోపిడికి గురి అవుతున్నారన్నారు. ఇట్టి విషయాలు యాజమాన్యం తెలిసి కూడా నిమ్మకు నీరెత్తని చందంగా వ్యవహరిస్తుందని, కాబట్టి ఇప్పటికైనా ఇట్టి విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఈ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రతి కార్మికునికి మరియు వారి కుటుంబానికి ఉచిత వైద్యం ఇన్ పేషెంట్ గా కల్పించాలని, ప్రతి కార్మికునికి ఏడో తేదీన సింగరేణి ప్రకారంగా జీతాలు చెల్లించాలని, సీఎం పీఎఫ్ లెక్కల వివరాలు సంవత్సరానికి ఒకసారి పుస్తకాలు కానీ, చిట్టీలు కానీ ఇవ్వాలని లెక్కలు పూర్తిస్థాయిలో వివరాలు ఉండాలని, తదితర డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జాటో దేశాయ్ నాయక్, డి. పద్మ, ఏముల వెంకటేష్, ఎం.రవి, రాం బాయ్, లక్ష్మి, కౌరమ్మ, రామగిరి రాజనర్సు, రాంగోపాల్, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్రె సంజీవరెడ్డి నియామకం పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కర్రే సంజీవ రెడ్డిని అధిష్టానం నియమించడం పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు సకినపల్లి శంకరాచారి,జంగా రాజయ్య, ఎండి రఫీ, చల్ల చంద్రమౌళి, ముల్కోజ్ వెంకటేశ్వర్లు,రాగుల రాజకుమార్, మంద రాంరెడ్డి, కూస రాజు, సల్పాల బాలకృష్ణ, ముసుకు సంపత్ రెడ్డి, ముసుకు శివరామకృష్ణ, పెద్దల రమేష్, కుమార్, రవి, రాజు, శ్రీను పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా కర్రె సంజీవరెడ్డి

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కర్రే సంజీవరెడ్డిని పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ పార్టీ సంస్థ గత జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న గారి భూమన్న సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొలనూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రెండుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పార్టీలో క్రియాశీలకంగా ఉండి గుజ్జుల రామకృష్ణారెడ్డి సారథ్యంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. తన కృషిని గుర్తించిన అధిష్టానం జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేయడంతో ఓదెల మండల పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పార్టీ పునర్ వైభవానికి పాటుపడతానని ఆయన అన్నారు. తన నియామకానికి సహకరించి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డికి పార్టీ నాయక త్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలి పారు. జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో సోమ వారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.నీటిపారుదల శాఖ, ఎస్పీ ఆఫీస్, ఉపాధి కల్పన శాఖ, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లా రెడ్డిపేట, గంభీరావుపేట తంగల్లపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.